క్లుప్తంగా

ఫిట్టర్ల బదిలీలు నిలిపివేయాలి

మణుగూరు రూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా నుంచి ఫిట్టర్ల బదిలీలను సింగరేణి యాజమాన్యం నిలిపివేయాలని సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అత్యధికంగా ఉన్నారనే సాకుతో ఏరియా నుండి ఫిట్టర్ కార్మికులను యాజమాన్యం బదిలీ చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. రెండేళ్లు కాకముందే బదిలీ ప్రక్రియను ముందు ఉంచడంతో ఫిట్టర్లు మనోవేదనకు గురవుతున్నారన్నారు.

గొర్రెల లబ్ధిదారులకు అవగాహన

దుమ్ముగూడెం: మండలంలో రెండో విడత గొర్రెల లబ్ధిదారులకు మండల ప్రత్యేకాధికారి సులోచనరాణి అవగాహన కల్పించారు. మండలానికి 70 యూనిట్లు మంజూరు కాగా శుక్రవారం మండలంలోని కన్నాపురం గ్రామంలో 12 మంది లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. మొత్తం యూనిట్ ధర రూ.1.75 వేలు, కాగా లబ్ధిదారుడు చెల్లించే రూ.43 వేలు త్వరగా చెల్లిస్తే పంపిణీ చేయడం జరుగుతుందని, త్వరగా తమ వాటా చెల్లించే విధంగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాలరావు, వెటర్నరీ అసిస్టెంట్ ఫాతిమా, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఫ్రైడే డ్రైడే'



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మణుగూరు రూరల్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పలు గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది ఇంటింటిని సందర్శిస్తూ, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ స్వర్ణలత, రాంప్రసాద్, సుమా, విజయ, శైలజ, భవాని, స్రవంతి, లక్ష్మీ, దుర్గ పాల్గొన్నారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

దుమ్ముగూడెం: మండలంలోని కె.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి ఫెయిలైన విద్యార్థులకు సప్లిమెంటరీ తరగతులను ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావులు శుక్రవారం ప్రారంభించారు. మొత్తం 8 ఆశ్రమ పాఠశాలలకు చెందిన 118 మంది విద్యార్థులు ఈ తరగతులకు హాజరు కానున్నారు. విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలపై దృష్టి పెట్టాలని బాగా చదివి పరీక్షలకు సన్నదం కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రేగుబల్లి హెచ్ఎం ధనసరి నాగమణి, పెద్దముసిలేరు హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వీఓఏల నిరసన

అశ్వారావుపేటరూరల్: వీఓఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక పాత ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద వీఓఏలంతా బతుకమ్మలను పేర్చి నిరసన వ్యక్తం చేశారు. వీఓఏల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, లేని పక్షంలో రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. పుల్లయ్య, పిట్టల అర్జున్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మణుగూరు రూరల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ బాడిశ సతీష్ అన్నారు. మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సర్పంచ్ సతీష్‌ను గ్రామపెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాంరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ గద్దం భాస్కర్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి గాయాలైన ఘటనపై కేసు

దమ్మపేట: లారీ ఢీకొన్న ఘటనలో యువకుడికి తీవ్రగాయాలయిన ఘటనలో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... దమ్మపేట గ్రామానికి చెందిన కొడిమెల శ్రీహరి ఈ నెల 7న ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి నుంచి దమ్మపేటకు వస్తున్న క్రమంలో ముష్టిబండ గ్రామ శివారులో లారీ ఢీ కొట్టడంతో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తండ్రి కొడిమెల వెంకటరత్నం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రవికుమార్ తెలిపారు.

చర్మం.. జరపైలం..



వేసవిలో పెరుగుతున్న ఫంగల్ ఇన్ఫెక్షన్లు

- చర్మవ్యాధుల బారిన పడుతున్న ప్రజలు
- సన్‌బర్న్‌తో జాగ్రత్త అంటున్న నిపుణులు
- తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ముప్పే



భద్రాచలంఅర్బన్: ఎండలు మండుతున్నాయి. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ పైగా నమోదవుతున్నాయి. ఈ దశలో అప్రమత్తంగా లేకుంటే ఎంతో మంది చర్మ వ్యాధులబారిన పడుతున్నారు. ఎండలో ప్రయాణాలు సన్‌బర్న్, ర్యాష్ వంటి సమస్యలకు దారి తీస్తున్నాయి. ప్రస్తుతం భద్రాచలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చర్మ వ్యాధి నిపుణుల వద్దకు ఇలాంటి సమస్యలతో అధిక శాతం మంది వస్తున్నారు. వేసవిలో చర్మ రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం అయిన భద్రాచలం ప్రస్తుత ఎండ తీవ్రత కారణంగా అనేక చర్మ వ్యాధుల స్థానిక ప్రజలను చుట్టుముడుతున్నాయి.

వేసవిలో ఇబ్బందే..

వేసవిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమిపై పడతాయి. దీంతో చర్మ వ్యాధులతో పాటు, ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా సన్‌బర్న్, ర్యాష్ (చెమట పొక్కులు), చెమట గ్రంథుల వల్ల ఏర్పడే గడ్డలు (ఉడుకు గడ్డలు), ఫంగల్ ఇన్ఫెక్షన్లు, చికున్ ఫాక్స్, సన్ఎలర్జీ, ఇతర చర్మ వ్యాధులతో పాటు, మహిళలు మంగు వ్యాధి గురయ్యే అవకాశాలు ఉన్నట్లు వైద్య నిపుణులు చెపుతున్నారు. ఎండలో తిరిగే వారితో పాటు, ఉక్కపోత ప్రాంతాల్లో ఉండే వారు ఈ వ్యాధుల బారిన పడతారు.

ఇవీ సమస్యలు..

ఎండలో ఎక్కువగా తిరిగే వారు సన్‌బర్న్‌కు గురవుతుంటారు. చర్మం అంతా కాలినట్లు మచ్చలు ఏర్పడతాయి. అలాగే, చెమట గ్రంథుల వలన ఉడుకు గడ్డలు ఏర్పడతాయి. అధిక ఉష్ణోగ్రతల్లో ఉండే వారికి ఎక్కువగా వస్తుంటాయి. చిన్న సెగ్గడ్డలుగా వస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఇంకా ఎండలో తిరిగిన వారికి ఎక్కువగా చెమట కాయలు(రాష్) వస్తుంటాయి. గాలిసోకని మందమైన దుస్తులు, సిల్క్ దుస్తులు ధరించిన వారు వీటి బారిన పడతారు. దీంతో కొందరికి చర్మం అంతా కంది పోయినట్లు, మరి కొందరికి వంటి నిండా పొక్కులు వస్తాయి. వీటి నివారణకు వైద్యుని సలహా మేరకు లోషన్లు వాడాలి. తరుచూ నీరు, పానీయాలు సేవించాలి. పలు సమస్యలకు క్రీములు, పౌడర్లు అందుబాటులో ఉన్నాయి. అలాగే, బిగుతుగా ఉండే వస్త్రాలు ధరించే వారికి, స్నానం చేసి సరిగ్గా తుడుచుకోకపోతే ఫంగల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. ఇంకా వేసవిలో వైరల్ ఇన్‌ఫెక్షన్ చికున్ ఫాక్స్(అమ్మవారు) ఎక్కువగా సోకుతుంది. ఈ వ్యాధిపై మూఢనమ్మకాలు ఉండటంతో ఎక్కువ మంది మందులకు దూరంగా ఉంటారు. దీంతో ముఖంపై గుంటలు పడటం వంటివి చోటుచేసుకుంటాయి. సకాలంలో మందులు వాడితే చర్మంపై ప్రభావం పడదు. వైద్యుని సలహా మేరకు యాంటీ బయోటిక్ మందులు వాడాలి.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

వేసవిలో శరీరానికి నూనె వంటి పదార్థాలు, లోషన్లను వాడాలి. ఎక్కువగా ఎండబారిన పడకుండా గొడుగు, తలకు టోపీ ధరించాలి. ముఖ్యంగా లూజు దుస్తులు, కాటన్ దుస్తులు ధరించాలి. రాత్రి వేళల్లో సైతం గాలి సోకే ప్రదేశంలో నిద్రించాలి. గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయాలి. అనంతరం శరీరాన్ని శుభ్రంగా తుడుచుకోవాలి. స్నానం అనంతరం చర్మానికి పౌడర్ రాసుకుంటే చెమట పొక్కులు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు నివారించవచ్చు. ఫంగల్ ఇన్ఫెక్షన్లు సోకిన వారు వాడే టవల్స్ మరొకరు వాడితే వారికి సోకే అవకాశం ఉంది. వాటిని వేడి నీటిలో నానబెట్టి వాష్ చేయాలి.

సన్ లోషన్లు వాడాలి



ప్రస్తుతం ఫంగల్ ఇన్ఫెక్షన్లతో ఎక్కువ మంది చికిత్స కోసం వస్తున్నారు. ఈ వేసవిలో ఆ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. కొందరు మందుల షాపులకు వెళ్లి స్టెరాయిడ్ ఆయింట్‌మెంట్ వాడుతున్నారు. అలా చేయడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. వైద్యుడి సూచన మేరకు మందులు వాడాలి. సన్‌బర్న్ కాకుండా సన్‌స్క్రీన్ లోషన్లు వాడితే మంచిది.

– మాధురి, డెర్మటాలజీ వైద్యులు, భద్రాచలం ప్రభుత్వాస్పత్రి

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్



అశ్వారావుపేటరూరల్: డీలర్లతో మాట్లాడుతున్న సీఐ బాలకృష్ణ

అశ్వారావుపేటరూరల్: నకిలీ విత్తనాలు అమ్మినా, సరఫరా చేసిన బాధ్యులపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని అశ్వారావుపేట సీఐ బాలకృష్ణ హెచ్చరించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో గల అగ్రికల్చర్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు విక్రయించే వారంతా ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్ పొంది, వ్యవసాయ శాఖ నుంచి అనుమతి ఉన్న విత్తనాలే రైతులకు విక్రయించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై బి.రాజేష్‌కుమార్, ఏఓ నవీన్, డీలర్లు పాల్గొన్నారు.

గుండాల: రానున్న ఖరీఫ్ సీజన్‌లో మండలంలో రైతులను ఆసరా చేసుకుని ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పురుగుమందులు, విత్తనాలు, ఎరువులు విక్రయాలు జరుగుతుంటాయని ఈ క్రమంలో నకిలీ విక్రయాలు ఎక్కువగా జరుగుతాయని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బయట నుంచి ఎక్కువగా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి విక్రయాలు జరుపుతారని స్థానిక వ్యాపారులు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి బిల్లులు లేకుండా విక్రయాలు జరిపినా, అధిక రేట్లకు విక్రయించినా, నకిలీ విక్రయాలు జరిపిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై రతీష్, అరుణ్, పోలీస్ సిబ్బంది, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ



వితరణ అందజేస్తున్న ఎమ్మెల్యే వీరయ్య

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం, కమలాపురం గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పొదెం వీరయ్య వితరణ అందజేశారు. శుక్రవారం బాధిత మురికిపూడి వీరాజు, కంగాల మారయ్య, కంగాల నాగరాజు కుటుంబాలను పరామర్శించి వారికి నిత్యావసరాలు, ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లంక శ్రీనివాస్‌రావు, నాయకులు బైరెడ్డి సీతారామారావు, అప్పల్ రెడ్డి, ఉబ్బ వేణు, దేవా, సర్పంచి సోడి చలపతి, పిలక వెంకట రమణారెడ్డి, గుమ్మడి శీను, శివ, సోడి చంటి, ఉకే రవి, సతీష్, ముత్యం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో..

దుమ్ముగూడెం గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత మురికిపూడి వీరాజు కుటుంబానికి యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మిడియం బాబురావు రూ.3 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కారం పుల్లయ్య, ట్రస్ట్ కన్వీనర్ యలమంచి శ్రీను, ట్రస్ట్ సభ్యులు యలమంచి వంశీ, ఎంపీటీసీ కొర్సా చిలకమ్మా, బత్రి నరసింహారావు, సతీష్, త్రినాథులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి



డీఎస్ఓతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం: తడిసిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా వెంటనే రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యంతో రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం మండల పరిధిలోని మొండికుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున్‌రావు, డీసీఓ వెంకటేశ్వర్లుతో మాజీ ఎమ్మెల్యే పాయం మాట్లాడి ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులందరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని కోరారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి ఆందోళన చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కమటం నరేష్, పొంగులేటి శ్రీనన్న సైన్యం నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల రవి, కందిమల్ల రామిరెడ్డి, రాగం మల్లయ్య, బిక్కసాని సత్యం, ఏకాంబరం, వీరభద్రం, పర్వత నరేష్, చిట్యాల సత్యం, మానాది వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న అయోధ్య

బూర్గంపాడు: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు. సారపాకలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ గ్రామ శాఖల సమావేశాలు నిర్వహించి బూత్ కమిటీలు వేయాలన్నారు. బూత్ కమిటీలలో ఎన్నుకున్న వారికి నియోజకవర్గ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పేదలందరికీ రేషన్‌కార్డులు, ఇళ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారెడ్డి పుల్లారెడ్డి, మండల కార్యదర్శి ముర్వా వెంకటేశ్వరరావు, అలవాల సీతారామిరెడ్డి, పేరాల శ్రీనివాసరావు, సబ్కా నాగేశ్వరరావు, పాండవుల భిక్షం, ముదిగొండ బాలకృష్ణ, మల్సూర్, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రాము

మణుగూరు రూరల్ : కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రాము, కేజీబీవీ జిల్లా ప్రతినిధి బానోత్ పద్మలు పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ... సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కె.మీరాహుస్సేన్, కారం సీతారామయ్య, బి.భాస్కర్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వీఆర్ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేసి వారిని క్రమబద్ధీకరణకు క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపినందుకు వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



పినపాక: పాలాభిషేకం నిర్వహిస్తున్న వీఆర్ఏలు..



చంద్రుగొండలో..



అన్నపురెడ్డిపల్లిలో..

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భద్రాచలంటౌన్: భద్రాచలం డివిజన్‌లో నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అందుర్తి కాంతి, కొంగర శ్రీను, కుమారస్వామి, రఘునాథబాబు, సీతారాములు, ప్రభాకర్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ఎంఎంఎస్'లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) ఫలితాల్లో స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించగా, మరో 13 మంది విద్యార్థులు ఈ ఉపకార వేతనానికి విడుదలైన ఫలితాల్లో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను శుక్రవారం అభినందించారు. అశ్వారావుపేటలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.కీర్తిశ్రీ జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించగా, ఆర్.రమేష్ 4వ, వై బేబి జాహ్నవి 7, డీ.శ్రీవల్లి 8, బీ.అమూల్య 9వ ర్యాంకును సాధించి తమ ప్రతిభ చాటారు. అదే విధంగా పలువురు విద్యార్థులు స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం నరసింహారావు తెలిపారు. కీర్తిశ్రీని స్థానిక ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి, జ్ఞాపికలు అందించారు.

క్రీడా మైదానంలో తాటి మొద్దులు..

- తొలగించాలని క్రీడాకారుల వినతి



మైదానంలో అడ్డుగా ఉన్న తాటి మొద్దులు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీలోగల క్రీడా మైదానం ఆవరణలో పదుల సంఖ్యలో తాటి చెట్ల మొద్దులు ఉన్నాయి. క్రీడా మైదానాన్ని శుభ్రం చేసే క్రమంలో అడ్డుగా ఉన్న తాటి చెట్లను తొలగించగా, వాటి మొద్దుల్ని ఆవరణలోనే కుప్పగా ఉంచారు. దాంతో ఆటలు ఆడే సమయంలో ఈ తాటి మొద్దులు అడ్డుగా ఉంటున్నాయని, వాటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



అశ్వారావుపేటరూరల్: సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అశ్వారావుపేటరూరల్: పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించడం, ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. కమ్యూనిస్ట్ నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించగా సుందరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. సత్యనారాయణ, పుల్లయ్య, పిట్టల అర్జున్, చిరంజీవి, మడిపల్లి వెంకటేశ్వరరావు, మడకం గోవిందు, జగన్నాథం, మురళీ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: సారపాకలోని సుందరయ్య నగర్‌లో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజిని, ఎస్కే అబీదా, వెంకటేశ్వర్లు, బయ్యా రాము, బర్ల తిరుపతయ్య, రామకృష్ణ, నిమ్మల పద్మ పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: స్వతంత్ర సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచి సీతారామయ్యల స్ఫూర్తితో మండలంలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని మాజీ ఎంపీ, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మిడియం బాబురావు పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచి సీతారామయ్య వర్ధంతిల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు డీసీసీబీ మాజీ చైర్మన్ ఎలమంచి రవికుమార్, పార్టీ భద్రాచలం నియోజవర్గ కో కన్వీనర్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, నాయకులు మర్మం చంద్రయ్య, పద్మ, చిలకమ్మ, సూర్యచంద్రరావు, శ్రీనుబాబు, సమ్మక్క, ప్రసాద్, కాక కృష్ణ, వాగే ఖాదర్ బాబు, కొడాలి లోకేష్ బాబు, సోయం వీర్రాజు, గుడ్ల సాయి రెడ్డి, ఉపసర్పంచ్‌లు గుడ్ల రామ్మోహన్ రెడ్డి, తాళ్లూరి ఆదినారాయణ పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో, సుందరయ్య నగర్‌లో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాయకులు టీవీఎం వీ ప్రసాద్, సత్రపల్లి సాంబశివరావు, బొల్లం రాజు, ఉప్పతల నరసింహరావు, లెనిన్ బాబు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్సై ఏఎస్ఎన్ రావు, సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ.నర్సారెడ్డిలు ప్రారంభించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, నాయకులు సున్నం గంగా, బండారు శరత్ బాబు, వెంకటరెడ్డి, సంతోష్ కుమార్, నాగరాజు, జి.లక్ష్మణ్, భూపేంద్ర, నారాయణ, శ్రీనివాస్, కొరసా రవి, ఏఎస్సై వెంకన్న, నాగరాజు, లక్ష్మణ్, అజయ్ కుమార్, రామరాజు, ముత్తయ్య, రాంబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: పార్టీ స్థానిక కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాయి రాజా, పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటాచారి, హమాలీ సంఘం నాయకులు దాసరి బాబు, బేతి రాంబాబు పాల్గొన్నారు.

చర్ల: స్థానిక బీఎస్ రామయ్య భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మచ్చా రామారావు, బందెల చంటి, ఊడుగుల షారోని, పామారు బాలాజీ, వరదల వరలక్ష్మి పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నిమ్మల మధు, గద్దం వెంకటేశ్వర్లు, వనమా రమేశ్, గుగులోతు అనిల్, కోసయ్య, రాము, చంటి, మంగమ్మ పాల్గొన్నారు.

దమ్మపేట: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, కొప్పుల శ్రీను, నరసింహరావు పాల్గొన్నారు.



బూర్గంపాడులో..



భద్రాచలంఅర్బన్: మజ్జిగ పంపిణీ ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఎస్సై పీఏఎన్ రావు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148
భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476
ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416
ఎన్. శేషయ్య - 99121 99148